# కేసీఆర్ సీఎం కావడం ఖాయం

- కడియంకు భారీ మెజార్టీ తథ్యం
- కార్యకర్తలు ఐక్యంగా శ్రమించాలి
- జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, నవంబర్ 9 : కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నామినేషన్ కార్యక్రమానికి తరలుతున్న కార్యకర్తలకు జెండా ఊపి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను సీఎం తెలంగాణలో ప్రారంభించారన్నారు. రైతాంగానికి నిరంతరం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారన్నారు. కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. వార్ వన్‌సైడే అని నిరూపిత మైనప్పటికీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణలో భారీ మెజార్టీతో కడియం శ్రీహరిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్ష కార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం మాజీ జడ్పీటీసీలు పోకల శంకరయ్య, గంగసాని రంజిత్‌రెడ్డి, గోసంగి కిష్టయ్య, విండో చైర్మన్లు శ్రీశైలం, ఉపేందర్, నాయకులు చిట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డి, గుర్రం బాలరాజు గౌడ్, ఆంజనేయులు, వీరన్న, యాదగిరి, జయరాజేశ్వర్ గౌడ్, శ్వేతపూర్ణచందర్, భాస్కర్‌రెడ్డి, విజయభాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, కవితావెంకటేశ్, మల్లయ్య, శ్రీహరి, వేముల శ్రీనివాస్, విష్ణు, గంగాధర్ పాల్గొన్నారు.


లింగాలఘనపురం : జెండా ఊపి కడియం నామినేషన్ యాత్రను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

**కడియం నామినేషన్‌కు బీఆర్‌ఎస్ శ్రేణులు..**

రఘునాథఫల్లి : మండలంలోని వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ శ్రేణులు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వారాల రమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి నామినేషన్‌కు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా రమేశ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తుండడంతో ప్రజలు బీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు కారు గుర్తుకే ఓటు వేసేలా ప్రచారం నిర్వహిస్తున్నామని కడియం శ్రీహరి లక్ష మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేసి గెలిపించుకుంటామన్నారు. నామినేషన్‌కు తరలివెళ్లిన వారిలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, నాయకులు నామాల బుచ్చయ్య, మూడు తిరుపతి, మడ్లపల్లి సునీత, ఉత్తెపు సత్యనారాయణ, మడ్లపల్లి రాజు, వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.


రఘునాథఫల్లి : నినాదాలు చేస్తున్న నాయకులు


జఫర్‌గఢ్ : తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

**'కడియం' నామినేషన్‌కు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు**

జఫర్‌గఢ్ : బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు గురువారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ శ్రేణులు వాహనాల్లో పెద్ద సంఖ్యలో స్టేషన్‌ఘన్‌పూర్‌కు తరలివెళ్లారు. ఎంపీపీ సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ ఎంపీపీ కనుకయ్య, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు, మార్కెట్ మాజీ చైర్మన్ బ్రహ్మారెడ్డి, రాజేశ్‌నాయక్, ఇల్లందుల శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, మాజీ ఎంపీపీ అయోధ్య, పెద్దిరెడ్డి, ఇన్నారెడ్డి, నాగేశ్వర్, యువరాజు, శ్రీనివాస్, చేతన్, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.


స్టేషన్ ఘన్‌పూర్‌లో డాక్టర్ బొల్లపల్లి కృష్ణకు బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో బొల్లపల్లి కృష్ణ చేరిక

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 9: సొంత ఖర్చుతో కాంగ్రెస్ పార్టీని బలపేతం చేయడంలో ఎంతో కృషి చేసిన ఆయన స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి టికెట్ ఆశించిన టీ పీసీసీ వైద్య విభాగం డాక్టర్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణకు కాకుండా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేని సింగపురం ఇందిరకు టికెట్ ఇవ్వడంతో మంగళవారం ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కాగా, గురువారం నియోజకవర్గం కేంద్రంలో కడియం నామినేషన్ అనంతరం శివాజీ సర్కిల్ వద్ద నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో కడియం శ్రీహరి ఆధ్వరంలో మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో కృష్ణ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంత్రి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరకు ఓటు వేస్తే పనుల కోసం ఇందిరను కలువడానికి హైదరాబాద్ , చెన్నై, విజయవాడకు పోవాల్సి ఉంటుందని, నియోజకవర్గంపై ఎలాంటి అవగాహన, ప్రేమ లేని ఇందిర ఎన్నికలప్పుడే ఈ నియోజకవర్గానికి వస్తుంది కానీ, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాదన్నారు. అలాంటివారికి ఓటు వేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దని ప్రజలకు వివరించారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం జయసుధ

వేలేరు, నవంబర్ 9: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం జయసుధ సూచించారు. గురువారం వేలేరు మండల కేంద్రంలో రైతువేదిక వద్ద ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు బైరి రాణి, ఐకేపీ అధికారులు రాజేందర్, రైతులు, ఐకేపీ నిర్వహకులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి ఆలయ చైర్మన్ చేయూత..


కిరాణా దుకాణం ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు

చిల్పూరు, నవంబర్ 9 : మంబలంలోని పల్లగుట్ట గ్రా మానికి చెందిన నిరుపేద అ యిన దార రాణి దివ్యాంగురాలికి చిల్పూరు ఆలయ చైర్మన్ పీ శ్రీధర్‌రావు చేయూత ని చ్చారు. జీవనోపాధిగా కిరాణా దుకాణ ఏర్పాటుకు రూ. 1,50,000 వేలతో డబ్బా ని ర్మాణం చేపించి, దుకాణా సరకులను అందజేసి, గురువారం ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాణి దివ్యాంగురాలు కావడంతో జీవనోపాధి లేఖ ఇబ్బందులు పడుతుం డడంతో జీవనోపాధి కలిపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పల్లగుట్ట బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, దేవస్థానం డైరెక్టర్ సంపత్‌రాజ్, మాజీ సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ చేరాలు, సోషల్ మీడియా ఇన్‌చార్జి జయప్రకాశ్, బీఆర్‌ఎస్ నాయకులు ఆనందం, అశోక్‌పాల్, అనిల్ పాల్, రవి పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కే ఎమ్మార్పీఎస్-టీఎస్ మద్దతు

ధర్మసాగర్, నవంబర్ 9 : బీఆర్‌ఎస్ పార్టీకే ఎమ్మార్పీఎస్-టీఎస్ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్-టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేశ్ ఖన్నా తెలిపారు. గురువారం మండల కేంద్రంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్-టీఎస్ ఇన్‌చార్జి పొడిశెట్టి ప్రతాప్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్-టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేశ్ ఖన్నా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ, మాదిగ ఉపకులాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కడియం శ్రీహరిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ మాదిగలకు శాశ్వత శత్రువులని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ కోసం 28 ఏండ్ల నుంచి పోరాటం చేస్తుంటే కాంగ్రెస్, బీజేపీలు మాదిగలను ఓట్ల కోసమే వాడుకొని మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల రాకేశ్, ధర్మసాగర్ మండలాధ్యక్షుడు చింతల జయరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దార విజయ్‌కాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు జన్ను సంజీవ్, జిల్లా యువసేన అధ్యక్షుడు యశ్వంత్, మండల ఉపాధ్యక్షులు చిట్యాల కుమార్, గిన్నారపు అనిల్ కుమార్, అజయ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్-టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేశ్ ఖన్నా

## ప్రభుత్వ జూనియార్ కాలేజీకి వాటర్ డిస్పెన్సర్ బహూకరణ

ధర్మసాగర్, నవంబర్ 9: మండల కేంద్రానికి చెందిన తెలంగాణ గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్ర నాయకుడు గంగారపు రమేశ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియార్ కాలేజీకి రూ. 20 వేల విలువ గల వాటర్ డిస్పెన్సర్ గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు పౌర సమాజం తోడ్పాటు అందించినప్పుడే ప్రభుత్వ విద్యా సంస్థలు వర్ధిల్లుతాయన్నారు. సామాజిక బాధ్యతతో రమేశ్ వితరణ అనేక మందికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. దాత రమేశ్ మాట్లాడుతూ కళాశాలకు తన వంతు సహకారాన్ని అందించానని తెలిపారు. ఈ సందర్భంగా రమేశ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి జ్యోతి, అధ్యాపకులు కనుకయ్య, కరుణాకర్, బాబురావు, రాములు, అజమ్, గణేశ్, మంజుల, ప్రభాకర్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.


ప్రభుత్వ జూనియార్ కాలేజీ బహూకరించిన వాటర్ డిస్పెన్సర్

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన పెద్దపెండ్యాల విద్యార్థి

ధర్మసాగర్, నవంబర్ 9: మండలంలోని పెద్దపెండ్యాల జడ్పీఎస్ఎస్ స్కూల్ విద్యార్థి బచ్చలకూరి అఖిల్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 5న ఎల్ బీ కాలేజీలో అండర్-19 వాలీబాల్ పోటీలను నిర్వహించారు. వరంగల్ జిల్లా టీం నుంచి అఖిల్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ స్కూల్ పీఈటీ సుధాకర్ తెలిపారు. ఈ నెల 10 నుంచి 12 వరకు సిద్దిపేట జిల్లాలో జరుగబోయే రాష్ట్ర పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకారపు అన్నమ్మ, ఎంపీటీసీ ఆకారపు నాగయ్య, మాజీ సర్పంచ్ తోట స్రవంతి, ఉప సర్పంచ్ శివాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

## కళాకారులకు డప్పుల అందజేత

చిల్పూరు, నవంబర్ 9 : మండలంలోని పల్లగుట్ట, కృష్ణాగూడెం గ్రామాలకు చెందిన డప్పు కళాకారులకు రూ.2.40 వేలు విలువైన డప్పులను, పంచ్చా, కం డువ, టీషర్ట్‌లను గురువారం చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లగుట్ట బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రత్నాకంర్‌రెడ్డి, కృష్ణాగూడెం ఎంపీటీసీ సాదం నర్సింహులు, దేవస్థానం డైరెక్టర్ కుంచాల సంపత్‌రాజ్, మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, సుధాకర్, చేరాలు, పల్లగుట్ట ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ చేరాలు, పల్లగుట్ట సోషల్ మీడియా ఇన్‌చార్జి జయప్రకాశ్, బీఆర్‌ఎస్ నాయకులు ఆనందం, అశోక్‌పాల్, కిట్టు, అనిల్ ఉన్నారు.